www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 22 మార్చి 2024
5
చిత్తూరు



రోడ్డు ప్రమాదంలో సీపీఎం నేతకు గాయాలు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: రోడ్డు ప్రమాదంలో పలమనేరు సీపీఎం నేత ఈశ్వరయ్య తీవ్రగాయాలపాలైన సంఘటన గురువారం గంగవరం మండల సమీపంలోని నాలుగురోడ్ల కూడలి వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. గంగవరం మండలం నాలుగురోడ్ల కూడలి వద్ద సీపీఎం నాయకులు ఈశ్వరయ్య,



సుబ్రమణ్యం వాహనాన్ని ఓ యువకుడు ద్విచక్ర వాహనంలో వచ్చి ఢీకొట్టాడు. దీంతో ఈశ్వరయ్యకు గాయాలు కాగా అతన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, నాయకులు సురేంద్రన్, ఓబుల్‌రాజులు ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు.

జనసేనకు లేని అభ్యంతరం మీకేంటి?

- సుగుణమ్మకు నారా లోకేష్ 'క్లాస్'
- గెలుపు కోసం పనిచేయాలని హితబోధ
- ప్రచారం చేసుకోమని 'ఆరణి'కి భరోసా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు స్థానికుడు కాదని, నాన్ లోకల్ అని టిడిపి మాజీ ఎంఎల్‌ఎ సుగుణమ్మ పది రోజుల నుంచి ఆత్మీయ సమావేశాలు పెట్టి, రెబల్ రాజకీయం నడుపుతున్న తీరుపై టిడిపి యువనేత నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. నారా లోకేష్ కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమలకు విచ్చేసిన నారా లోకేష్ కుటుంబ సభ్యులను మాజీ ఎంఎల్‌ఎ సుగుణమ్మ కలిసారు. కొంతమంది ముఖ్య నేతలతో నారా లోకేష్ సమావేశమై పొత్తులో భాగంగా తిరుపతి ఎంఎల్‌ఎ టిక్కెట్ జనసేనకు ఇవ్వడం జరిగిందని, లోకల్, నాన్ లోకల్ అంటూ సమావేశాలు, సభలు పెట్టి కార్యకర్తలను గందరగోళం సృష్టించవద్దని క్లాస్ తీసుకున్నారు. జనసేన పార్టీకి లేని అభ్యంతరం టిడిపి నేతలకు ఎందుకని మండిపడినట్లు తెలుస్తోంది. తిరుపతి సీటును టిడిపి వదులుకోవడం తనకూ బాధగానే ఉందని, పొత్తులో భాగంగా తమ ధర్మాన్ని పాటించామన్నారు. టిక్కెట్ల విషయంలో గొడవలు సృష్టించవద్దని సూచించారు. టిడిపి అధికారంలోకి వస్తే పార్టీ ప్రోటోకాల్ పదవిని సుగుణమ్మకు ఇస్తామని హామీ ఇచ్చినట్లు


నారా లోకేష్‌తో సుగుణమ్మ

సమాచారం. తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులే ఉంటారని, అభ్యర్థిని మార్చుకోవడం, పాత అభ్యర్థిని కొనసాగించుకోవడం ఆ పార్టీ నిర్ణయం అని పేర్కొన్నారు. ఎన్నికల సమయం దగ్గరలో ఉందని టిడిపి శ్రేణులు ఎటువంటి గందరగోళంలో ఉండవద్దని, వైసీపీ అభ్యర్థి ఓటమి కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీ నమ్ముకున్న వారిని ఎట్టి పరిస్థితుల్లో వదులుకునేది లేదని వారికి తగినంత గుర్తింపు ఇస్తామని నారా లోకేష్ చెప్పడం విశేషం. ఐవిఆర్ఎస్ సర్వే ప్రకారమే తిరుపతి జనసేన అభ్యర్థి అపార్టీ అధిష్టానం నిర్ణయించిందని పేర్కొన్నారు. దీంతోపాటు టిడిపి పార్లమెంటు తిరుపతి అధ్యక్షులు నరసింహ యాదవ్ తోనూ నారా లోకేష్ చర్చించారు. పార్టీలో అందరికీ టికెట్లు ఇవ్వలేమని, పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని చెప్పారు. పార్టీ శ్రేణులు అలకలు, కోపాలు మానుకొని గెలుపు కోసం పనిచేయాలని సూచించారు.

నాగబాబు జోక్యం

తిరుపతి జనసేన ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గురువారం నారా లోకేష్‌ను తిరుమలలో కలిసారు. 'లోకల్, నాన్ లోకల్' విషయమై ఫిర్యాదు చేశారు. అయితే ఈ సమస్యపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, టిడిపి నేతలు ఖచ్చితంగా కలిసి వస్తారని, రెండు మూడు రోజుల్లో అన్నీ సర్దుకుంటాయని చెప్పినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా జనసేనకు చెందిన కిరణ్‌రాయల్, రాజారెడ్డి ఆ పార్టీ ఇన్‌ఛార్జి నాగబాబును గురువారం కలిసారు. ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆరణి శ్రీనివాస్ గెలుపుకు కలిసి కృషి చేయాలని, లేదంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని నాగబాబు హెచ్చరించినట్లు సమాచారం.

నారా లోకేష్‌ను కలిసిన కోనేటి ఆదిమూలం

నారా లోకేష్‌ను సత్యవేడు సిట్టింగ్ ఎంఎల్‌ఎ, టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం, జడ్‌పి ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్‌కుమార్ మర్యాదపూర్వకంగా తిరుమలలో కలిసారు.

అవమానభారంతో వ్యక్తి బలవన్మరణం

- అందరూ చూస్తుండగా పోలీసులు షర్టు పట్టి ఈడ్చుకెళ్లారనే..
- ఆగ్రహించిన కుటుంబీకులు పోలీస్‌స్టేషన్ ఎదుట మృతదేహంతో బైఠాయించి నిరసన
- ఉన్నతాధికారుల జోక్యంతో ఎస్ఐపై బదిలీ వేటు


మృతదేహంతో పోలీసు స్టేషన్ ఎదుట నిరసన

ప్రజాశక్తి - వెదురుకుప్పం: గ్రామంలో మృదు స్వభావి. ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడేవాడు కాదు. తన పని తాను చేసుకుంటూ గ్రామంలో గౌరవంగా బతికేవాడు. అయితే అన్నదమ్ముల మధ్య గొడవ జరిగిన నేపథ్యంలో పోలీసులు అతని షర్టు పట్టుకుని లాక్కెళ్లి పోలీసు స్టేషన్‌లో విచారించడంతో అవమాన భారం భరించలేక చంద్రశేఖర్ (56) ఆత్మహత్య చేసుకున్నాడు. అతని మృతికి పోలీసులే కారణమని కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులు పోలీసు స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. వెదురుకుప్పం మండలం మాంబేడు పంచాయతీ మర్రిమాకులకండ్రిగ గ్రామానికి చెందిన చెంగయ్య, పాపమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు దేశయ్య, చంద్రశేఖర్. అన్నదమ్ముల మధ్య ఆస్తి గొడవలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఇటీవల గొడవ పడిన నేపథ్యంలో అన్న భార్య దేశయ్య భార్య శారద వెదురుకుప్పం పోలీసు స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేసింది. ఎస్ఐ వెంకటేశులు తమ సిబ్బందిని గురువారం సాయంత్రం గ్రామానికి పంపాడు. పోలీసులు అతని షర్టు పట్టుకుని, గ్రామ వీధుల్లో అందరూ చూస్తుండగా లాక్కుని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. తమదైన శైలిలో మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. అయితే అవమానంగా భావించిన చంద్రశేఖర్ పోలీసు స్టేషన్‌నుంచి తిరిగి వచ్చి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆస్తులుపోతే సంపాదించుకోవచ్చని, పోలీసుల దురుసు ప్రవర్తన వల్ల ప్రాణాలు పోయాయని, చంద్రశేఖర్ మృతికి పోలీసులే కారణమని మృతదేహంతో గ్రామస్తులు పోలీసు స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. చంద్రశేఖర్‌కు ముగ్గురు ఆడపిల్లలు. చంద్రశేఖర్ మృతిపై అతని తరపు బంధువులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వెంకటేశ్వర్లును విఆర్‌కు పంపుతున్నట్లు డిఎస్‌పి కె నరసింహమూర్తి తెలిపారు.

మఠం సిబ్బందిని బంధించి కొట్టారు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): హథీరాంజీ మఠం భూములను ఆక్రమించి ల్యాండ్ మాఫియాగా ఏర్పడి, పేదలను ఏమార్చి విక్రయిస్తున్నారని, అక్రమ నిర్మాణాల ఫోటోలు తీసిన మఠం సిబ్బందిని బంధించి భౌతికదాడులు చేశారని మఠం ఫిట్‌పర్సన్ రమేష్‌నాయుడు అన్నారు. మఠం భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గురువారం తిరుపతి మఠంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తిరుపతి నగర పరిధిలోని ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న హథీరాంజీ మఠంకు చెందిన 242/బి లోని 9.89 ఎకరాల భూమిలో అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారన్న సమాచారంతో ఈ నెల 18న మఠం సిబ్బంది అక్కడకు వెళ్లి ఫోటోలు తీయడానికి ప్రయత్నించగా అక్రమ నిర్మాణదారులు మఠం సిబ్బందిని బంధించి భౌతికంగా తీవ్ర గాయాలు పాలు చేశారని, ఇద్దరి చేతిలో 50వేల రూపాయలు పెట్టి ఫోటోలు తీసుకొని ఈ విషయాలను బయటకు చెబితే లంచం అడిగారని కేసు పెడతామని బెదిరించారన్నారు. తమకు ప్రాణహాని ఉన్నందున భయపడి కేసు పెట్టలేదని మఠం సిబ్బంది చెప్పారన్నారు. 242/బి లోని స్థలాన్ని మఠం ద్వారా 2015లో లీజు పొందిన చిన్నరంగయ్య, పెద్దరంగయ్యలు ఎండోమెంట్ ట్రిబ్యునల్ ద్వారా ఏడాదికి 2 వేల రూపాయలు చెల్లించే విధంగా అనుమతి తెచ్చుకున్నారన్నారు. వ్యవసాయం చేసుకోవడానికి అని పొందిన భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ లీజు రద్దు చేయవలసిందిగా హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. అయితే హైకోర్టు మఠంకు, లీజుదారుడుకి స్టేటస్కో ఇచ్చిందన్నారు. హైకోర్టు ఇచ్చిన స్టేటస్కో ఉత్తర్వులను గౌరవించకుండా తిరిగి సదరు భూమిలో దౌర్జన్యంగా నిర్మాణాలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం సదరు స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాల ఫోటోలు తీసి ఎండోమెంట్ కమిషనర్ కు లేఖ రాశానన్నారు. స్పందించిన కమిషనర్ తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సదరు స్థలంలో నిర్మాణాలను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని లేఖలు రాశారన్నారు. సదరు స్థలంలో కడప జిల్లాకు చెందిన నవీన్ అనే వ్యక్తి ప్రధాన సూత్రధారుడుగా ఉన్నాడని, అతనిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా అధికారులకు విజ్ఞప్తి చేశానన్నారు. హథీరాంజీ మఠం భూములపై సరైన పర్యవేక్షణ లేకపోయినకారణంగా నేడు మఠం భూములను కాపాడుకోవడం పెద్ద సవాలుగా మారిందన్నారు. 242/బి లో కొందరు పోలీసు ఉన్నతాధికారులూ స్థలాలు కొన్నట్టుగా సమాచారం అందిందని, దీనిపై ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నామన్నారు. ఇకనైనా మఠం భూములను ఎవరు అమ్మిన కొనవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మఠం ఏఈఓ శ్రీనివాసులరెడ్డి, లా అధికారిని ఎస్ వి. కవిత పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలు పరిష్కరించండి

- జెడ్పీ సీఈవోకు యూటీఎఫ్ వినతి


జెడ్పీ సిఈఒకు వినతి చేస్తున్న యుటిఎఫ్ జిల్లా నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సుదీర్ఘకాలంగా చిత్తూరు జిల్లాలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్ ద్వారా సేవలు అందించడంలో ప్రతిష్టంభనను తొలగించాలని యూటీఎఫ్ నాయకులు జెడ్పీ సీఈవోను కోరారు. జెడ్పీ సీఈవో గ్లోరియని యుటిఎఫ్ జిల్లా నాయకులు కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సత్వరమే మంజూరు చేయాలన్నారు. రిటైర్మెంట్ అయ్యే వారికి తుదిచెల్లింపుల విషయంలో ఇబ్బందులు తొలగించాలని, అలాగే ప్రతి నెల ఉద్యోగి నుండి వసూలు చేసే చందా మొత్తాలను ఆన్లైన్లో ద్వారా తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జివి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మణిగండన్, గౌరవాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సహాధ్యక్షులు రెహానా బేగం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీనావతి, నాయకులు బాషా, ఏకాంబరం, పార్థసారథి, సురేష్, గణేష్ కుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

14మంది వలంటీర్లు రాజీనామా


రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని కుప్పిగానిపల్లి పంచాయతీకి చెందిన 14మంది వలంటీర్లు గురువారం తమ కొలువులకు రాజీనామా చేశారు. ఆ మేరకు ఎంపీడీవోకు రాజీనామా పత్రాలను అందజేశారు. వలంటీర్లు మాట్లాడుతూ కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రత్యక్ష ప్రచారం చేయకూడదన్న నిబంధనలతో రాజీనామా చేసి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ భరత్‌ను కుప్పంలో గెలిపించుకోవడానికి పని చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామ్మూర్తి, ఎంపీటీసీ వెంకటేష్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో వలంటీర్

- విధుల నుంచి తొలగింపు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వలంటీర్‌ను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ షన్మోహన్ గురువారం ఉత్వర్వులు జారీ చేశారు. మండలంలోని రామభద్రపురం క్లస్టర్-5 వలంటీర్ పి.రోహిత్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘిన వలంటీర్‌ను విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు గురువారం అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

వాహన తనఖీల్లో చీరలు, డ్రెస్ మెటీరియల్స్ పట్టివేత

- ఐదుగురిపై కేసు నమోదు




ప్రజాశక్తి-సోమల: వాహన తనిఖీల్లో సోమల పోలీసులు చీరలు, డ్రెస్ మెటీరియల్స్ స్వాధీనం చేసుకొని ఐదుమందిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ వెంకటనరసింహులు కథనం మేరకు.. బుధవారం రాత్రి మండల కేంద్రంలో వాహన తనిఖీలు చేపట్టామన్నారు. కర్నాటక రిజిస్ట్రేషన్‌తో వస్తున్న వాహనాన్ని అడ్డుకొని పరిశీలించగా 113చీరలు, 172డ్రెస్ మెటీరియల్స్, 8గౌన్లు, 3బెడ్‌షీట్లు, ఇతర దుస్తులు గుర్తించామన్నారు. కారులో వస్తున్న ఐదు మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ఓ ప్రేమ జంట తమ పెద్దల నుంచి కాపాడాలని పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని తీర్థం పంచాయతీకి చెందిన రిజ్వానా(18), ఎం.కొత్తూరు పంచాయతీకి చెందిన రూపేష్(23)లు ప్రేమించుకున్నారు. మూడు రోజుల ముందు పెళ్లి చేసుకున్నారు. విషయం తెలుసుకున్న రిజ్వానా కుటుంబీకులు నిరాకరించారు. భయపడిన ప్రేమజంట గురువారం పోలీసులను ఆశ్రయించారు. అప్పటికే సమాచారం అందుకున్న గ్రామ పెద్దలు పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకొని ఇరువురి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పారు. ప్రేమజంట కలిసుండేలా తీర్మానించారు.

అప్పారి వెంకటస్వామికి ఘన నివాళి


నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-ఐరాల: అమరజీవి యూటీఎఫ్ నాయకులు, వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి 23వ వర్థంతి సందర్భంగా గురువారం మండలంలోని యూటీఎఫ్ సభ్యులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఏకాంబరం మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి ఘనతను, ఉద్యమ స్ఫూర్తిని, ఆదర్శ జీవితాన్ని, నిడారంబరతను గుర్తింప చేస్తూ, ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయులు కూడా ఉద్యమ స్ఫూర్తితో నడుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి లీలావతి, అరుణ్‌కుమార్, సరోజమ్మ, వాణి, రోజారాణి, కరుణ, రామచంద్రనాయుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోడ్ పక్కాగా అమలు కావలి: కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఎన్నికల కోడ్ పక్కాగా అమలు కావాలని, అందుకు అధికారులు పూర్తి స్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఏఆర్‌వో, కమిషనర్ డాక్టర్ అరుణ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ఎంసీసీ, ఎఫ్‌ఎస్టీ, వీఎస్టీ, లా అండ్ ఆర్డర్ బృందాలతో ఏఆర్వో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఎన్నికల కోడ్ అమలు తీరును పక్కాగా తనిఖీ చేయాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వ భవనాలు, నైట్ సెంటర్లు, పెట్రోల్ బంకులు, దేవాలయాలు, బ్యాంకులు, టెలిఫోన్, తపాలా , కార్యాలయాలు తదితర ప్రాంతాల్లో ఎలాంటి రాజకీయపరమైన పోస్టర్లు బ్యానర్లు లేకుండా చూడాలన్నారు. రోజువారి రిపోర్టులను సకాలంలో, సక్రమంగా అందించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జరిగే సంఘటనలను, తీసుకునే చర్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, ఏసీపీ రామకృష్ణుడు, ఇన్‌ఛార్జ్ ఎంహెచ్చ్వో చిన్నయ్య, సీఎంఎం గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

హై సెక్యూరిటీ సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: వార్డు సచివాలయాల ద్వారా అందించే వివిధ సర్వీసులకు సంబంధించి వినియోగించే హైసెక్యూరిటీ సర్టిఫికెట్లను కమిషనర్ డాక్టర్ అరుణ గురువారం పంపిణీ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో రాజకీయ పరమైన లోగోలు లేకుండా ఉన్న హైసెక్యూరిటీ సర్టిఫికెట్లను వినియోగించాలన్నారు. వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు అందించే సర్వీసులకు ప్రస్తుతం పంపిణీ చేసిన హైసెక్యూరిటీ సర్టిఫికెట్లని వినియోగించాలని ఆదేశించారు. గురువారం ఈ హైసెక్యూరిటీ సర్టిఫికెట్లను వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ కార్యదర్శిలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


విధుల్లో జాగ్రత్త..

- అధికారులకు ఆర్‌డీవో చిన్నయ్య హెచ్చరిక

ప్రజాశక్తి-పూతలపట్టు: ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందే ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలని ఆర్డీవో చిన్నయ్య హెచ్చరించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వలంటీర్లు, ఇతర అధికారులు రాజకీయ పార్టీలకు కొమ్ముకాస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అలాంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి ప్రవర్తనను అనుసరించి నడుచుకోవాలని తెలిపారు. ఒక పార్టీకి మద్దతుగా బహిరంగంగా మాట్లాడిన తప్పేనన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుబ్రహ్మణ్యంరెడ్డి, డీటీ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



సాహిత్యంతోనే చైతన్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న తులసినాథం నాయుడు

ప్రజాశక్తి-గంగవరం: సాహిత్యంతోనే చైతన్యం తీసుకురావడం సులభతరమని తెలుగు సాహిత్య సమితి అధ్యక్షులు తులసినాథం నాయుడు అన్నారు. గురువారం గంగవరం తెలుగు సాహిత్య సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ కవిత సందర్భంగా కవిత సమ్మేళనం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ అక్షరం విత్తనాలు నాటి ఊహలతో సాగు చేసేవాడు కవి అన్నారు. సాహిత్యాన్ని నేటి తరానికి అర్థమయ్యేలా ఉండాలని తద్వారా తెలుగు భాషను బ్రతికించుకోవడానికి వీలవుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు రచయితలు పాల్గొన్నారు.

ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20లక్షల విరాళం

ప్రజాశక్తి - తిరుపతి సిటి


బెంగుళూరుకు చెందిన అగర్వాల్ ఇండెక్స్ పర్నస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20 లక్షలు విరాళం అందించింది. ఈ సంస్థ ప్రతినిధి శ్రీ రాఘవేంద్ర ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని పరిపాలన భవనంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు.

ఘీంకారాలతో రైతులు గజగజ

- పంటలపై కొనసాగుతున్న ఏనుగుల దాడులు
- సోమల మండలం ఉప్పరపల్లి వద్ద స్వైరవిహారం
- టమాట, నీళ్ల పైపులు ధ్వంసం


టమాట పంట, పైపులు ధ్వంసం చేసిన ఏనుగులు

ప్రజాశక్తి-సోమల: రైతుల పంట పొలాల్లో ఏనుగుల దాడులు కొనసాగుతూనే ఉన్నారు. 15ఏనుగుల గుంపు సోమల మండల రైతులకు కలవరపాటుకు గురిచేస్తున్నాయి. పంటలపై స్వైరవిహారం చేస్తూ టమాట, మామిడి, వరి, డ్రిప్ పైపులను ధ్వంసం చేస్తూ నష్టం కలిగిస్తున్నాయి. మంగళవారం రాత్రి, బుధవారం రాత్రి సమయాల్లో ఆవులపల్లి, 81చిన్న ఉప్పరపల్లి పంచాయతీలలో ఘీంకరిస్తూ రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేశాయి. గురువారం రావులపల్లి పంచాయతీ సీతమ్మచెరువు సెల్ టవర్ వద్ద రైతు కదిరప్పకు చెందిన 50సెంట్లు టమోటా పంటపై ఏనుగుల మంద దాడి చేశాయి. బోరు పైపులను విరిచేశాయి. అదేవిధంగా మల్లేశ్వరపురం గ్రామానికి చెందిన జ్యోతినాయుడు, గంగాధర్ నాయుడు రైతులకు చెందిన మామిడి, వరి పంటలపై దాడులు చేసి నాలుగు ఎకరాలకు పైగా నష్టం కలిగించాయి. అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పండించిన పంటలను రాత్రిల్లో ఏనుగులు నాశనం చేస్తుటం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, కలిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ధ్వంసమైన పంటలను వీఆర్‌వో రమణ పంటలను పరిశీలించారు.



తొక్కి నాశనం చేసిన వరిని చూపుతున్న రైతు

పేదల అభివృద్ధికి తోడ్పతాం..: సునీల్



ఇంటింటి ప్రచారంలో సునీల్‌కుమార్

ప్రజాశక్తి-పూతలపట్టు: పేదల అభివృద్ధి, సంక్షేమానికి తోడ్పాటు అందిస్తామని వైసీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబురెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని తూగుంద్రం పంచాయతీ అవలకొండలో టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమనాయుడు, శ్రీధర్‌యాదవ్, నియాజ్ అలీ, ఫైరోజ్ అలీ, దిల్లు, ముర్థుజా, దాసరపల్లి శంకర్, చందా, వెంకటేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఆదరించండి: నారాయణస్వామి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధిని చూసి ఎమ్మెల్యేగా తన కుమార్తె కృపాలక్ష్మిని గెలిపించాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఓటర్లను కోరారు. గురువారం ఆయన ఎస్‌ఆర్ పురం మండలం పుల్లూరు పద్మాపురం, ఏయంపురం సచివాలయ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట ఎంపీపీ సరిత జనార్ధన్, జెడ్పిటిసి రమణప్రసాద్ రెడ్డి, నాయకులు మణి, గురువారెడ్డి, దిలీప్‌రెడ్డి, కుప్పయ్య, హరిరెడ్డి, మహేష్, అమృతరాజ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-గుడిపల్లి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా గుడిపల్లిలో టీడీపీ నాయకులు గురువారం అన్నదానం చేశారు. 500మందికి అన్నదానం చేసి, స్వీట్లు పంపిణీ చేసినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాబునాయుడు, చంద్రశేఖర్, హేమంబర్‌గౌడ్, చంద్ర, మణి తదితరులు పాల్గొన్నారు.

'ఆగిన అభివృద్ధిని వివరించాలి'

ప్రజాశక్తి-రామకుప్పం: టిడిపి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు వివరించాలని చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, ఆనందరెడ్డి, మునస్వామి పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో మాట్లాడారు. వైసీపీ వచ్చాక ఆగిన అభివృద్ధిని విస్తృతంగా ప్రజలకు వివరించాలని విజ్ఞప్తించారు. అనంతరం నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్‌లో అన్నదానం ఏర్పాటు చేసి చిన్నరులచేత కేక్ కత్తిరించి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నరసింహులు, రామ్మూర్తి, చలపతి, గంట్లప్ప గౌడు, సలాం సాబ్, సుబ్రిబాలు, కామరాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనుక్షణం అప్రమత్తత అవసరం



ప్రజాశక్తి-రామకుప్పం: సార్వత్రిక ఎన్నికలకు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలు, మౌలిక వసతులు, ఓటర్ల జాబితా తదితర వాటిపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వర, డిటి దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ప్రభుత్వ అధికారులు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ఎంపీడీవో శివశంకర్ అన్నారు. గురువారం మండల కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బందితో సమావేశం నిర్వహించి మట్లాడారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉద్యోగస్తులు పార్టీ ప్రచారాల్లో పాల్గొనకూడదన్నారు. కాదని పాల్గొనే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీఓ కిరణ్‌కుమార్, ఏపిఎం మీరాబాయి, ఏవో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సోమల: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులు వాలంటీర్లు రాజకీయ నాయకుల వెంట తిరగడం ప్రచారాలలో పాల్గొనడం చేస్తే ఎన్నికల సంఘం దృష్టికి విషయం తెలిస్తే ఉద్యోగాలు పోగొట్టుకోవాల్సి వస్తుందని తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో నారాయణ స్పష్టం చేశారు. గురువారం మండలంలోని సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

నేడు వైసిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం వైసిపి నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి గూడూరు వైసీపీ అభ్యర్థి మేరీగా మురళీధర్ హాజరు కానున్నారని ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, నల్లపరెడ్డి అభిమానులు పాల్గొనాలని కోరారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పాత బస్టాండ్‌లో రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణ పరిధిలో రాజనేని ఛారిట బుల్ ట్రస్ట్ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. ట్రస్ట్ సభ్యుడు రామానాయుడు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఏర్పాటు చేసిన చలివేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేంద్ర సాయుధ బలగాల కవాతు

ప్రజాశక్తి-తిరుపతిసిటీ: సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో జిల్లా ఎస్పీ కష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా, తిరుపతి సబ్ డివిజన్, ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంచార్జ్ సీఐ జయ నాయక్, ఎస్సై రామాంజనేయులు, బిఎస్ఎఫ్ ఎస్సై జి.సి. ఘోష్ ఆధ్వర్యంలో వైకుంఠపురం నుంచి ఫ్లాగ్ మార్చ్ ప్రారంభమై ముత్యాల రెడ్డి పల్లి, అన్నమయ్య సర్కిల్, రాయలచెరువు రోడ్డు మీదుగా రాయల్ నగర్, న్యూ మారుతి నగర్, అమరావతి నగర్, శాంతినగర్, సీతమ్మ నగర్ ప్రాంతాల పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఓటర్లకు ధైర్యం కలిగించడానికి, ఓటర్లను చైతన్యవంతులు చేయుటకు కవాతు నిర్వహించారు.

లేగ దూడకు శస్త్ర చికిత్స

- ప్రాణాపాయం నుంచి విముక్తి



శస్త్ర చికిత్స చేస్తున్న వైద్యాధికారి చందనప్రియ

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల బజారు వీధిలో ఉంటున్న రైతు రామచంద్రయ్యకు చెందిన ఆవు రెండు నెలల క్రితం పెయ్యదూడను ఈనింది. దూడ పుట్టినప్పటి నుండి అంబులికల్ హెర్నియా అనే వ్యాధితో బాధపడుతూ ఉండగా పశు వైద్యాధికారిని చందన ప్రియ దృష్టికి వ్యాధితో బాధపడుతున్న దూడ విషయం వచ్చింది. దీంతో ఆమె గురువారం దూడకు రైతు ఇంటి వద్దనే ఆపరేషన్ చేసి వ్యాధికి సంబంధించిన కణజాలాలను శస్త్ర చికిత్స ద్వారా తొలగించి దూడకు వ్యాధి నుండి విముక్తి కలిగించినట్లు తెలిపారు. ఆపరేషన్ తర్వాత దూడ ఆరోగ్యంగా ఉందని మరి కొద్ది రోజులు వైద్యుల పర్యవేక్షణలో మందులు దూడకు అందజేయనున్నట్లు తెలిపారు. వైద్యాధికారిణి దూడకు వ్యాధి నుండి విముక్తి కలిగించి ప్రాణ బిక్షపెట్టడంతో రైతు రామచంద్రయ్య ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీలో చేరిక



ప్రజాశక్తి-వెదురుకుప్పం: ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్టకు చెందిన వైసీపీ నేత వెంకటేష్‌రెడ్డి (సూరిరెడ్డి), పుల్లూరుకి చెందిన మాజీ ఎంపీటీసీ గుర్రప్ప, గిరి, నాయకులు రమేష్‌లు గురువారం టీడీపీలో చేరారు. తిరుమల పర్యటనకు విచ్చేసిన నారా లోకేష్‌ను వారు కలిశారు. లోకేష్ సమక్షంలో గురువారం రేణిగుంట విమానా శ్రయం వద్ద టీడీపీలో చేరారు. వారితో పాటు అనుచరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు జయశంకర్ నాయుడు, రాజశేఖర్‌నాయుడు, భాస్కర్ నాయుడు, గురునాథం, యోగేశ్వర్ నాయుడు, సిద్దయ్యశెట్టి, చంద్రబాబు ఒడ్డి, బాలాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

థామస్ సమక్షంలో..

ప్రజాశక్తి-కార్వేటినగరం: టీడీపీ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో గురువారం పలువురు యువకులు పార్టీలో చేరారు. మండలంలోని సురేంద్ర నగరం పంచాయతీ దాసరిగుంటకు చెందిన 15మంది యువకులు థామస్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో జనసేన జీడీ నెల్లూరు ఇన్‌ఛార్జ్ పొన్న యుగంధర్, నాయకులు చెంగల్‌రాయులు యాదవ్, రాజేంద్రరెడ్డి, రవి యాదవ్, రమేష్, జనార్ధన్ రాజు, తిరుమల నాద్ తదితరులు పాల్గొన్నారు.



రామకుప్పంలో..

మురళీమోహన్ ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-యాదమరి: మండలంలోని మాదిరెడ్డిపల్లి పంచాయతీలో గురువారం టీడీపీ పూతలపట్టు ఇన్‌ఛార్జ్ డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా పంచాయతీలోని నాలుగు గ్రామాలకు చెందిన సుమారు 35మంది టీడీపీలో చేరారు. వారికి మురళీమోహన్ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు మురాజీ యాదవ్, రబ్బీ, విజయేంద్ర యాదవ్, శంకరన్న, మునస్వామి, సుబ్రహ్మణ్యం, బాల య్య, కన్నయ్య, ధనంజయ, ఆనందయ్య తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పంలో..

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని మణీంద్రం పంచాయతీ, మొద్దులంక గ్రామానికి చెందిన వైసీపీ నేతలు నరేష్, ప్రశాంత్ రెడ్డి టిడిపి పార్టీలో చేరారు. గురువారం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు పిఏ మనోహర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆనందరెడ్డి, మునస్వామి, నరసింహులు, చలపతి, మునిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకులపై కేసు కొట్టివేత



ప్రజాశక్తి -క్యాంపస్: ఎస్వీయు రిజిస్ట్రారు అవినీతిపై 2017లో నిరసన తెలిపిన పలు విద్యార్థి సంఘాల నాయకులపై నమోదు చేసిన కేసును కోర్టు కొట్టివేస్తూ గురువారం తీర్పు ఇచ్చింది. శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యా లయం 2017 సంవత్సరం అప్పటి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్ దేవరాజుల నాయుడు అవినీతి, అక్రమాలకు పాల్ప డ్డారని, వారి అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్వీ యూనివర్సిటీలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం, ఎఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐల ఆధ్వర్యంలో నెల రోజులపాటు తీవ్రంగా బంద్‌లు, బాయ్‌కాట్‌లు నిర్వహిం చారు. ఈ నేపథ్యంలో వైసిపి విద్యార్థి నాయకులు వి హరిప్రసాదరెడ్డి, పోతు మురళీధర్, పి హేమంత్ కుమార్ రెడ్డి, డిజె సుధీర్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయ కులు శివారెడ్డి, చలపతి, శశి, ఏఐవైఎఫ్ కత్తి రవి, ఎన్ఎస్‌యు ఐ అమృతేజ, వసీంఅక్రంతో పాటు మొత్తం 21 మంది పై అక్రమంగా ప్రభుత్వా న్ని అడ్డం పెట్టుకొని కేసు నమో దు చేశారు. ఏడు సంవత్సరాలు ఈ కేసును విచారించిన తిరుపతి 4వ ఏడిజె న్యాయస్థానం గురువారం కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయ కులు గత ప్రభుత్వ అవినీతి, అక్రమా లపైన సాధించిన ఘన విజయంగా అభివర్ణించారు.

తాగునీటి సమస్య పరిష్కారంలో
నిర్లక్ష్యం ఎందుకు?: మాజీ ఎమ్మెల్యే



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : త్వరిత గతిన పైపు లైన్ మరమ్మతు లు చేసి గూడూరు పట్టణ ప్రజలకు సకాలంలో నీరు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొ న్నారు. గూడూరులోని ఆయన నివాసంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ నిర్బంధ పన్నుల వసూళ్లు అయితే త్వరగా చేస్తారని, కానీ మంచినీళ్లు మాత్రం ఇవ్వరా?..గూడూరు పట్టణ ప్రజలపై ఇంత నిర్లక్ష్యమా?' అని ప్రశ్నించారు.గూడూరు పట్టణంలో మూడు రోజుల నుండి నీటి సరఫరా లేక గూడూరు పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పగిలిన పైపులైన్లు యుద్ధం ప్రాతిపదికన బాగుచేయాల్సి వు న్నా పట్టించుకోకుండా నీటి సరఫ రా పునరుద్ధరించడానికి ఇంకా రెండు రోజులు పడు తుందని చెప్పడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. శుక్రవారంలోపు నీటి సరఫరాని పునరుద్ధరించి పట్టణ ప్రజలకు నీరు అంధించకపోతే శనివారం పట్టణ ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని బిందెలతో ముట్టడిస్తామని హెచ్చరించారు.

విద్యార్థులు ఆరోగ్యంపై
తగు జాగ్రత్తలు తీసుకోవాలి



ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: విద్యార్థులు ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులు సూచించారు. మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ దామోదర్ నాయుడు అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య అధికారి దివాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మెడికల్ క్యాంపు నిర్వహించి విద్యార్థులకు రక్త పరీక్ష, యూరిన్ పరీక్ష నిర్వహించారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు కలిగి ఉండాలన్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. మండలంలో గ్రామ పంచాయతీ ప్రజలు వాతావరణం కారణంగా పలు రకాల విష జ్వరాలు ప్రబలం కావడంతో భయాందోళన గురవుతున్నట్లు వారు తెలిపారు. విష జ్వరాలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, గ్రామ ఏఎన్ఎంలు, జిఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల మోసం!

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్: పట్టపగలే పెట్రోలు బంకుల్లో యథేచ్ఛగా మోసాలు సాగుతున్నాయి. నిఘా వేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుం డడంతో వినియోగదారులు భారీగా మోసపో యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంకటగిరి పట్టణంలోని అడ్డరోడ్ సెంటర్లోని ఇండియన్ ఆయిల్ పెట్రోలు బంకులో గురువారం ఆయిల్ పట్టుకున్న ఓ వినియోగ దారుడు విస్తుపోయి తమ ఆవేదనను తెలిపాడు. వరి కోత యంత్రాల సూపరువైజరుగా వున్న ఓ వ్యక్తి ఇండియన్ ఆయిల్ డీజిల్ ప్రతిరోజూ ఏడువేల రూపాయలకు తీసుకెళుతుంటానని తెలిపారు. అయితే ప్రతిరోజూ ఈ బంక్‌లో డీజిల్ తక్కువ వస్తోందని గమనించిన ఆ వ్యక్తి గురువారం బంకులో బాయ్స్ చేసే మోసాన్ని పసిగట్టి నిలదీశాడు. డీజిల్ పట్టే వాహనదారుడుకి బాయ్‌కి మధ్య వివాదం తలెత్తడంతో ఆ బంకు మేనేజర్ సర్దిచెప్పి పంపారు. ఏడువేల రూపాయలకు డీజిల్ కొనుగోలు చేస్తే, 200 రూపాయల నుండి 250 రూపాయలు వరకు ఈ బంకులో మోసపోవాల్సి వస్తోందని దీనిపై నిలదీస్తే సక్రమంగా డీజిల్ పంపింగ్ చేశారని తెలిపారు. ఈ బంకులో ముగ్గురు వ్యక్తులు ఇలా వాహనదారులను మోసం చేస్తున్నారని, కొలతల అధికారులు తనిఖీలు చేసే పరిస్థితి లేకపోవడంతో పెట్రోల్ బంకులు ఎలా మోసగిస్తున్నాయో తెలిసిందన్నారు. జిల్లా సంబంధిత అధికారులు ఈ మోసాన్ని అరికడుతామని వినియోగ దారులకు భరోసా కల్పించాలని కోరాడు.

నేటి సమాజానికి యువత అవసరం

ప్రజాశక్తి - క్యాంపస్: నేటి సమాజానికి యువత ఎంతో అవసరమని వారు నిర్వహించాల్సిన విధులు గురించి నెహ్రూ యువజన సేవాసంఘం అధ్యక్షురాలు జ్యోతిలక్ష్మి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-15, దత్త గ్రామమైన మల్లంగుంటలో ఇంజనీరింగ్ ఈసీఈ వాలంటీర్లు, ప్రోగ్రాం అధికారి డాక్టరు డి. యువశ్రీ గురువారం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి నెహ్రూ యువజన సేవాసంఘం అధ్యక్షురాలు జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో యువత నిర్వహించాల్సిన విధులు గురించి తెలిపారు. సమాజ కార్యక్రమాల్లో యువత ఎలా పాల్గొనాలో వివరించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్రం విభాగం నుంచి విద్యార్థులు విచ్చేసి బాలల హక్కులు, సైబర్ క్రైమ్, ప్రాథమిక హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



ప్రజాశక్తి -కోట : గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు ఆరోగ్యంగా వుండవచ్చని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీ ప్రగతి విద్యా సంస్థల కో ఆర్డినేటర్ వెంకయ్య పేర్కొన్నారు. కోట మండలంలోని శ్రీ ప్రగతి విద్యా సంస్థల ఛైర్మన్ పసుపులేటి కిషోర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సేవలో భాగంగా చంద్రశేఖర పురంలో గురువారం స్పెషల్ క్యాంపు నిర్వహించారు. పరిశుభ్రతపై అవగా హన ర్యాలీ ఏర్పాటు చేశారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలిగించి పరిసరా లను పరిశుభ్రం చేశారు. దోమల నిర్మూ లనకు తగిన జాగ్ర త్తలు తీసు కోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

ఎస్‌టి కాలనీ వాసుల వినతి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఏర్పేడు మండలం కోబాకు గ్రామపంచాయతీ మిట్ట ఎస్‌టి ఎరుకల కాలనీ లోని తమ భూమిని దౌర్జన్యంగా ఆక్రమిం చుకుంటూ దాడికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఎస్టి కాలనీ వాసులు అభ్యర్థించారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఎస్టి కాలనీకి చెందిన బాధితులు జి. రామసుబ్బమ్మ, జి.వెంకటేశ్వ ర్లు, నాగయ్య మాట్లాడుతూ కోబాక గ్రామపంచాయతీ మిట్టలోని సర్వేనెంబర్ 174లో గ్రామ కంటం భూమిలో సుమారు 15 కుటుంబాలు నివాసం వుంటు న్నాయని ఇదే కాలనీలో 40 సంవత్సరాల క్రితం ఉండి ఉద్యోగరీత్యా గ్రామం వదిలి వెళ్లిన వెంకటయ్య కుమారుడు అరుణ్ కాలనీలోని తమ స్థలాలను ఆక్రమించుకుంటూ కబ్జా చేసేందుకు యత్నిస్తున్నా డని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నాడని తెలిపారు. వృత్తిరీత్యా కానిస్టేబుల్ అయిన అరుణ్ పోలీసుల దౌర్జన్యంతో గ్రామంలోకి వచ్చి దాడులు చేస్తూ భయభ్రాంతు లకు గురి చేస్తు న్నా రన్నారు. వారి దౌర్జన్యానికి భయపడి గత ఏడా ది కాలంగా తమ కుటుంబం ఏర్పేడులో జీవనం సాగిస్తోందన్నారు. రెవెన్యూ అధికారులు సైతం ఈ ఆక్రమణను అడ్డుకున్నారని, కబ్జాదారులు వారి పై ఎదురు దాడి చేస్తున్నారన్నారు. ఎక్కడికి వెళ్లి ఫిర్యాదు చేసినా అరుణ్ కానిస్టేబుల్ కావడంతో న్యాయం జరగకపోగా తిరిగి వేధింపులు ఎదురవుతు న్నాయన్నారు. ఉన్నతాధికారులు తమ గోడును విని న్యాయం చేయాలని కోరారు.

అర్హులందరూ
ఓటు హక్కు వినియోగించుకోవాలి



ప్రజాశక్తి -సత్యవేడు: అర్హులైన పౌరు లందరూ ఓటు హక్కు వినియోగిం చుకునేలా ప్రోత్సహించాలని తిరుపతి జిల్లా సత్యవేడు మండల సోషల్ మీడి యా నోడల్ అధికారి హరీష్ పేర్కొన్నా రు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు అక్షరాస్యత, ఎన్నికల ప్రక్రియకు ఓటర్లను సంసిద్ధం చేయడంపై(స్వీప్) పంచాయతీ సెక్రటరీలకు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు గురువారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా నోడల్ అధికారి హరీష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రాథమిక పరిజ్ఞానాన్ని ఓటర్లకు అందిం చాలని ఉద్దేశంతో స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొ న్నారు. ఎన్నికల సమయంలో సమాచారంతో కూడిన నిర్ణయాన్ని ఓటర్లు తీసుకునే అవకాశం ఏర్పడుతుంద న్నారు. ఎన్నికల సంఘం సి విజిల్ యాప్ ద్వారా ఎన్నిక ల ప్రచారంలో,ఎన్నికల సమయంలోనూ చోటు చేసుకునే అవకతవకలపై సంబం ధిత జిల్లా ఎన్నికల అధికారికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే త్వరగా సమస్య పరిష్కారం అవుతుందన్నారు. సివిజిల్ యాప్‌పై, ఎన్నిక ల కోడ్ ఉల్లంఘనపై ఎలా ఫిర్యాదు చేయాలో ఓటర్లకు వివరిం చాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగిం చుకునే వెసులుబాటు వచ్చిందన్నా రు. ఈ కార్యక్రమంలో సత్యవేడు పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్, ఇరుగుళం సెక్రటరీ ప్రకాష్,మాధవి, కుముద, యుగంధ ర్, లీలామాధవ్, లోకేశులు, రమణ మూర్తి, జలజశ్రీ పాల్గొన్నారు.

కర్నాటక మద్యం పట్టివేత



ప్రజాశక్తి-రామకుప్పం: అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజపేట రోడ్డు నుంచి రామకుప్పంకు మద్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. శాంతిపురం మండలానికి చెందిన మహేష్‌ని అరెస్ట్ చేసి అతిని వద్ద నుంచి ద్విచక్ర వాహనం, రూ.25వేల విలువచేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించమన్నారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-పలమనేరు: వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం పలమనేరులో వెలుగుచూసింది. పలమనేరు ముత్తాచారి పాలెంకి చెందిన ధరణి, శ్రీనివాసులు దంపతులు. వీరికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. భర్త శ్రీనివాసులు, కుటుంబీకులు ఇబ్బందులు వేధింపులకు గురి చేయడంతో ధరణి అమ్మగారి ఇంటికి వచ్చిన గురువారం మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ప్రజల్ని దగా చేసిన వైసిపి, బిజెపిలను ఓడించండి'

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: రాష్ట్రంలో, కేంద్రంలో గత ఐదేళ్లుగా ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ ప్రజల్ని అన్ని విధాలుగా దగా చేసి, కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, అవినీతి, అరాచక పాలన సాగించిన వైసిపి, బిజెపి పార్టీలకు తగు బుద్ధి చెప్పి ఎన్నికల్లో సాగనంపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజన్, సహాయ కార్యదర్శి టి.జనార్ధన్ పిలుపిచ్చారు. గురువారం చిత్తూరు ఎస్టీయు కార్యాలయంలో జిల్లా సిపిఐ ముఖ్యకార్యకర్తల సమావేశం వి.సి.గోపీనథ్ అధ్యక్షతన జరిగింది.

సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో శ్రీకాళహస్తి మండలం చల్లపాలెం విద్యార్థి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. చల్లపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువు తున్న ఎం.మోనిష్ జాతీయ స్థాయిలో 1278వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మునిలీలావతి, విద్యా కమిటీ సభ్యులు విద్యార్థి మోనిష్‌ను అభినం దించారు.

'పౌష్టికాహారం బాధ్యతగా పంపిణీ చేయాలి'

ప్రజాశక్తి -బాలాయపల్లి : పౌష్టికాహారం బాధ్యతగా పంపిణీ చేయాలని ఐసీడీఎస్ సూపరు వైజర్ రాజేశ్వరి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నాయు డు చెరువు కండ్రిగ గ్రామంలోని పౌష్టికాహార వారోత్సవాలు నిర్వ హిం చారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టి అర్హత ఉన్న వారికి అందించాలన్నారు. బరువు తక్కువ, వయసుకు తగిన ఎత్తు లేనివారిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. అంగనవాడీ సిబ్బంది అంగన్‌వాడీ కార్యాలయంలో పౌష్టికాహారం తినే విధంగా పర్యవేక్షించా లన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశ, మహిళా రక్తహీనత కలిగిన వారిని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సుచరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు 23 మంది అర్హత

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు శివ పబ్లిక్ స్కూలుకు చెందిన 28 మంది విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నిర్వ హించిన ప్రవేశ పరీక్షలకు శ్రీకాళహస్తిలో హాజర య్యా రు. ఇందులో 23 మంది ఉత్తీర్ణత సాధించినట్లు శివ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య , డైరెక్టర్ ప్రసన్నలు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా జి హరినాథ్ అత్యధిక మార్కులు 50 మార్కులకు 41 మార్కులు సాధించి ప్రథమ స్థాయిలో నిలిచినట్లు స్కూలు ప్రధానోపాధ్యాయులు గురుచంద్ర తెలిపారు. మహమ్మద్ అర్హన్ 40 మార్కులు, ఏ .మనోహర్ 37 మార్కులు సాధించారని వారు తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని సిఐ దివాకర్ రెడ్డి కోరారు. ఎస్ఐ ప్రతాప్ ఆధ్వర్యంలో సిఆర్‌పిఎఫ్ పోలీస్ బలగాలు కంచరపాలెం కరిపాకం తదితర గ్రామాలలో గురువారం కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛ వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నిర్భయంగా ఓటు వేయడానికి భరోసా కల్పించడమే ధ్యేయంగా ఈ కవాతు నిర్వహించినట్లు తెలిపారు ప్రలోభాలకు ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఐ షణ్ముగం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం యాదవ్ మృతికి నివాళులు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: అప్పలాయిగుంట వడమాలపేట మండలం ఎస్‌బీఆర్‌పురానికి చెందిన మేకల సుబ్రమణ్యం యాదవ్ గత కొద్ది రోజులు గా అనారోగ్యంతో చికిత్స పొం దుతూ పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెం దాడు. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఎస్‌బిఆర్‌పురానికి వెళ్లి సుబ్రహ్మణ్యం పూలమాలవేసి భౌతిక కాయం వద్ద నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. వారిని ఓదార్చారు. ఆయన వెంట ఎస్‌బిఆర్ పురం సర్పంచి మని రాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

